## :: సుందరకాండ పఠనం – శ్రీ త్యాగరాజస్వామి కృతి – 31.12.2020 ::

**01.** పల్లవి : నాపాలి శ్రీరామ భూపాలక సోమ ।
కాపాడ సమయము నీ పాదము లీరా ॥ ॥ నాపాలి ॥

**02.** చరణం : భళి భళి భక్తుల పూజా ఫలము నీవనుకొంటి ।
నళినలోచన నీకు నలుగు పెట్టెరా ॥ ॥ నాపాలి ॥

**03.** చరణం : కోటి మన్మథులైన సాటిగా నీ సొగసు ।
నాటియున్నది మదిని మేటి శ్రీరామ ॥ ॥ నాపాలి ॥

**04.** చరణం : తొలి పూజా ఫలమేమో కలిగె నీపద సేవ ।
నలువకైనను నిన్ను తెలియగ తరమా ॥ ॥ నాపాలి ॥

**05.** చరణం : పతిత పావన నీవు పాలించకుంటేను ।
గతి మాకెవరు మమ్ము గ్రక్కున బ్రోవు ॥ ॥ నాపాలి ॥

**06.** చరణం : కోరి నీ పద సేవ సారెకు సేయను తలచి ।
మారామా నాలోనే మరులు కొన్నాను ॥ ॥ నాపాలి ॥

**07.** చరణం : నిరుపేదకబ్బిన నిధి రీతి దొరికితివి ।
వర త్యాగరాజునికి వరద మ్రొక్కెదరా ॥ ॥ నాపాలి ॥

- - -